# నేతన్నలకు రూ.30 కోట్ల రుణమాఫీ

- రూ. 280 కోట్ల బకాయిలు విడుదల
- చేతివృత్తులు, కులవృత్తులకు చేయూత
- చేనేత సహకార సంఘాలకు త్వరలో ఎన్నికలు
- సెల్ఫ్‌హెల్ఫ్ గ్రూప్ మహిళలకు కోటీ 30 లక్షల చీరలు
- ఐఐహెచ్‌టికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


రుణమాఫీ చెక్కును అందచేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

"నేతన్నలకు చెందిన రూ. 30 కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నాం. వారి కళ్లల్లో ఆనందం చూడాలని రూ.290 కోట్ల బకాయిలు విడుదల చేసాం. గతంలో ఆర్భాటం, సినీ తారల తళకు బెళుకులు తప్ప.. నేతన్న ఆత్మగౌరవంతో బతికే పరిస్థితి లేదు. బిఆర్ఎస్ సర్కార్ బతుకమ్మ చీరల బకాయిలను చెల్లించకుండా ఆలస్యం చేసింది. కానీ మేం వాటిని చెల్లించి రాజకీయాలకతీతంగా సిరిసిల్ల కార్మికులను ఆదుకున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. చేనేత రంగంలో అధునిక శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టి)ని సోమవారం హైదరాబాద్‌లోని లలితకళాతోరణంలో వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు చొప్పున కోటి 30 లక్షల చీరలను బతుకమ్మ చీరల స్థానంలో నేతన్నలకు ఆర్డరివ్వనున్నట్టు చెప్పారు. రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. రైతన్న ఎంత ముఖ్యమో కాంగ్రెస్ ప్రభుత్వానికి నేతన్న కూడా అంతే ముఖ్యమని వ్యాఖ్యానించారు. "గత సర్కార్ పదేళ్ల కాలంలో ఈ సంస్థ ఏర్పాటుపై ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఫలితంగా తెలంగాణకు చెందిన విద్యార్థులు ఐఐహెచ్‌టిలో చేరాలంటే ఒడిశా, ఎపికి వెళ్లాల్సిన పరిస్థితి. కాంగ్రెస్ సర్కార్ అధికారం చేపట్టిన వెంటనే దీనిపై దృష్టి సారించి యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశాం" అని సిఎం అన్నారు. ఐఐహెచ్‌టిలో ఏటా 60 మంది విద్యార్థులకు శిక్షణ అందిస్తామని చెప్పారు. ఈ ఏడాదికి గాను తెలుగు యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్నామని,. వచ్చే ఏడాది నుంచి ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేసే స్కిల్ యూనివర్సిటీలో ఐఐహెచ్‌టికి సొంత భవనం ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి చిత్తశుద్ధితో పని చేసిన కొండా లక్ష్మన్ బాపూజి పేరును ఈ ఇనిస్టిట్యూట్‌కు పెడుతున్నట్టు ప్రకటించారు. చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నేతన్నలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల్ని పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్లో వస్తున్న అనుకరణల బెడద నుంచి కాపాడేందుకు ట్రేడ్ మార్క్ కోసం ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఎరావత్ అనిల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేనేత వర్గానికి చేసిందేమి లేదని విమర్శించారు. వారి హయంలో రైతులు, చేనేతలు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. అధికారం కోల్పోగానే శవరాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. చేనేత పొదుపు లబ్ధిదారులకు, కుటుంబ పెద్దను కోల్పోయిన నామినీలకు ఈ సందర్భంగా సిఎం చెక్కులను అందించారు. అంతకు ముందు చేనేత అభయహస్తం లోగో వర్చువల్‌గా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ విజయలక్ష్మి, నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్, చేనేత, జౌళి శాఖ కమిషనర్ శైలజా రామయ్యర్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

**కొండా లక్ష్మన్‌ది త్యాగమయితే... కొందరిది బోగం**

"1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్రం వచ్చేవరకూ పదవులను చేపట్టనని ఎమ్మెల్యేగా, మంత్రిగా రాజీనామా చేశారు. చివరి వరకు ఆ మాటకు కట్టుబడి ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో నీలువ నీడ లేని కేసీఆర్‌కు జలదృశ్యం ఇచ్చి అండగా ఉంటే, అదే కేసీఆర్ ఆయనకు నిలువ నీడ లేకుండా చేశారు. తెలంగాణ కోసం పదవిని తృణప్రాయంగా వదిలేసిన బాపూజీది అసలు సిసలైన త్యాగం" అని రేవంత్ అన్నారు. అలాంటిది నేడేమో కొందరు రాజీనామాలు చేయటం, ఎలక్షన్లు తేవటం, కలెక్షన్లు చేసుకోవడం త్యాగమని చెప్పుకుంటున్నారని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఉద్యమం ముసుగులో ఫాం హౌజ్‌లు, బంగళాలు సంపాదించుకున్నారని విమర్శలు గుప్పించారు. తెలంగాణ సమాజం ఇదంతా గమనిస్తున్నదని హెచ్చరించారు.

## నేడు, రేపు రాష్ట్రంలో వర్షాలు

### పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో మంగళ, బుధవారాల్లో వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న తెలిపారు. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. ఆ జాబితాలో ఆదిలాబాద్, కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలున్నాయి. వర్షాలు పడే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముంది.

## దోస్త్ రిజిస్ట్రేషన్ గడువు పొడిగింపు

- సవరణ షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో బిఎ, బిఎస్సి, బికాం, బికాం ఒకేషనల్, బికాం ఆనర్స్, బిఎస్‌డబ్ల్యు, బిబిఎ, బిసి, బిబిఎం, బిసిఎ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా రిజిస్ట్రేషన్ గడువును బుధవారానికి పొడిగించారు. ఈ మేరకు దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన సోమవారం సవరణ షెడ్యూల్‌ను విడుదల చేశారు. బుధవారం వరకు వెబ్ ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని వివరించారు. మంగళవారం ప్రత్యేక కేటగిరీ విద్యార్థుల ధ్రువ పత్రాల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 12వ తేదీన ప్రత్యేక విడత సీట్ల కేటాయింపు ఉంటుందని వివరించారు. అదేనెల 13 నుంచి 16 వరకు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలనీ, ఫీజు చెల్లించాలని కోరారు. ఈనెల 13 నుంచి 16 కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని తెలిపారు.

## ఐడిబిఐ బ్యాంక్ 111వ శాఖలకు విస్తరణ

**ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో :** ఐడిబిఐ బ్యాంక్ హైదరాబాద్ జోన్‌లో 111 శాఖలకు విస్తరించినట్లు ప్రకటించింది. నగరంలోని ముషీరాబాద్‌లో కొత్త శాఖను ఏర్పాటు చేయడం ద్వారా ఈ స్థాయికి చేరినట్లు పేర్కొంది. ఈ కొత్త శాఖను బ్యాంకు అధికారులతో కలిసి ఐఆర్ఎస్ అధికారి, ఆదాయపన్ను శాఖ కమిషనర్ జీవన్ లాల్ లావిడియా ప్రారంభించారు. ఇది హైదరాబాద్ జోన్‌లో 111వ శాఖ కాగా, తెలంగాణలో 51వ శాఖ అని ఆ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ శరత్ కామత్, డిప్యూటీ జోనల్ హెడ్ వి వాసుదేవన్, జిఎం ఆర్‌హెచ్ సందీప్ పట్నాయక్, బ్రాంచ్ హెడ్ దీప్తి అన్నెపు పాల్గొన్నారు.

**In The Court of The Senior Civil Judge : Kavali**
**E.P.No. 2 / 2023**
**N.O.S.No.656/2010**
Between :
**N. Soujanya** - D.Hr
Vs
**V.Narayanamma** and others - J.Drs
**Notice**
To
JDR4. **Nagalla Latha @ Tirupathamma,** W/o **Venkateswarlu,** Mahilock, Plot No.111, Defence Colony, Sainikpuri, Secunderabad. అను వారికి
ఈ నెంబరున డి.హెచ్.ఆర్ నీపై ఇ.పి. దాఖలు చేసియున్నందుకు నీ నోటీసు నిమిత్తం నిమిత్తం **తే23-09-2024 ది**కి వాయిదా వేయబడి యున్నది. ఆదినము పగలు **10.30 గంటలకు** పై కోర్టు వారి యెదుట మీరు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.
**యన్.యస్.కిరణ్ కుమార్**
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది, కావలి.

**మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో**
**I.A. 237/2023 in O.S. 237/2018**
బిట్వీన్:
Vaddeswarapu Rajini kanth .... పిటీషనర్ / వాది
ఎదిరి
Pinapati Aruna (died) and others .... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
**To,**
**R3:** Pinapati Sarth Chandra S/o Syam Nanarao
**R4:** Machi Sirisha Priyadarshini @ Sirisha W/o Vasantha Kumar.
**R5:** Pinapati Sandhya D/o Syam Nanarao
**R6:** Pinapati Chandra Sekhar S/o Syam Nanarao
**R7:** Pinapati Siddartha D/o Syam Nanarao
All are R/o MIB-26, LIG House No. 118, A.P.H.B. Colony, Housing Board, Moula Ali, Grater Hyderabad, Telangana State . PIN-500040 .... Respondents
పై నెంబరులో పిటీషనర్ సదరు I.A. 237/2023 పిటీషను పరిహారమును కోరుచూ మీ హాజరు కొరకు ది. 03-10-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 03-10-2024
**బి.విజయకుమార్,**
**పిటీషనర్ / వాది తరపు అడ్వకేట్,**
**తెనాలి. సెల్ నెం: 9010201029**

# ఖమ్మం నగరంలో వరద బాధితులకు సిపిఎం సాయం

వరద బాధితులకు నిత్యావసర కిట్లను అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఖమ్మం నగరంలో అకాల వర్షాల వల్ల ముంపునకు గురైన ఆర్‌టిసి కార్మికులకు సిపిఎం జిల్లా కమిటీ నుంచి 100 మందికి నిత్యావసర కిట్లను అందించారు. సోమవారం ఖమ్మం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కార్మికులకు వరద సహాయక కిట్లు అందజేశారు. అలాగే, మున్నేరు వరద ముంపునకి గురైన సుందరయ్య నగర్ ఏరియా ప్రజలకు మిత్ర స్నేహ గ్రూప్ సంస్థ సౌజన్యంతో సిపిఎం ఆధ్వర్యంలో 100 వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఖమ్మంరూరల్ మండలం పెద్దతండా పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో సిఐటియు ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో భారీ వర్షాలు వచ్చి వారం రోజులు దాటిపోతున్నా ఇంకా కాలనీలు వరదమయంలో ఉన్నాయని, ఇళ్లలో బురద, నీళ్లతో వస్తువులు ఉన్నాయని అన్నారు. ప్రజలు అనేక అవస్థలు పడుతూ జీవనం సాగిస్తున్నారని, వారికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ.. అనేక ప్రాంతాల్లో పార్టీ ఆధ్వర్యంలో నిత్యావసర ఆహార వస్తువుల కిట్స్, దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేసినట్టు, పార్టీ శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తున్నట్టు తెలిపారు.

# ఫార్మాసిటీని రద్దు చేయాలి

- సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా
- మద్దతు తెలిపి ధర్నాలో కూర్చున్న ఎమ్మెల్యే, సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, సిపిఎం నాయకులు

సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని డప్పూరు, మల్గి, వడ్డీ గ్రామాల్లో ఏర్పాటు చేసే ప్రమాదకరమైన ఫార్మాసిటీని వెంటనే రద్దు చేయాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామాల రైతులు సోమవారం పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. రైతుల ధర్నాకు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మద్దతు తెలిపి.. రైతులతో కలిసి ధర్నాలో కూర్చున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మూడు పంటలు పండే పచ్చని ప్రాంతంలో వ్యవసాయాన్ని నాశనం చేసేలా ఫార్మాసిటీని పెట్టొద్దని డిమాండ్ చేశారు. వ్యవసాయంపైనే ఈ గ్రామాల ప్రజల జీవనాధారం ఉన్నదని, ఫార్మాసిటీ వల్ల ఇక్కడ వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న మంజీరా నది కలుషితమై సంగారెడ్డి జిల్లాతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా కూడా పూర్తిగా కలుషితమవుతుందని తెలిపారు. తాగు నీళ్ల లేక ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందన్నారు. 2013 భూసేకరణ చట్టంలో పంటలు పండే చోట పరిశ్రమలు పెట్టొద్దని ఉన్నప్పటికీ అధికారులు గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజలకు నష్టం చేసే ఫార్మాసిటీని తక్షణమే రద్దు చేయాలని, లేని పక్షంలో ఫార్మాసిటీ రద్దు చేసే వరకు రైతుల పక్షాన ఆందోళన చేస్తామని చెప్పారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ మాణిక్యం, గ్రామ రైతు నాయకులు రవీందర్, శివరాజ్, శ్రీకాంత్ మూడు గ్రామాల రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**IN THE COURT OF THE IIND ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE (MACT) AMALAPURAM : EAST GODAVARI DISTRICT**
**M.V.O.P.NO.34/2023**
**Between:**
**Chollangi Anasurya and others ...Petitioners**
**And**
**B.Sreenu and others ...Respondents**
**NOTICE TO RESPONDENT:**
R2. Yachri Satish, S/o Nageswara Rao, Hindu, Age Not Known, D.No: 1-38, Vidya Nagar, Miryalaguda, Nalgonda, Telangana Pin 508 207 (Owner of Lorry bearing Regd. No: TS 05 UD 0066) In the above M.V.O.P N.O.34/2023 the2nd respondents hearing date stand posted to **30.09.2024** at **10:30** a.m. before the 2nd additional District and Sessions Judge Amalapuram, E.G. Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.
**Hearing date: 30.09.2024**
**N.Rajasekhar, Advocate, Amalapuram, E.G.Dt., A.P.**
**Cell: 9849193665**
**Amalapuram**
**Dt:10.09.2024**

# చిన్నవయసులోనూ నడుం నొప్పి

**ప్రజాశక్తి - హైదరాబాద్ :** భారత్‌లో దాదాపు ప్రతి 13 మందిలో ఒకరు నడుం నొప్పితో బాధపడుతున్నారు. పెద్దగా చెప్పుకోదగాన కారణాలు ఏమీ లేకుండానే దాదాపు 90 శాతం మందికి ఈ సమస్య వస్తోంది. అయితే దీన్ని పూర్తిగా నియంత్రించుకోవచ్చని నిపుణులు తెలిపారు. చిన్న చిన్న పరిష్కారాలతోనే మనల్ని ఎంతగానో బాధించే నడుం నొప్పి నుంచి ఉపశమనం పొందొచ్చని కిమ్స్ ఆస్పత్రిలో న్యూరో రీహాబిలిటేషన్ విభాగానికి చెందిన డాక్టర్ అజయ్ కుమార్ మిద్దె, డాక్టర్ సిద్ధార్థ్ ఘంటాయత్ తెలిపారు.

**మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో**
**I.A. 290/2022 in O.S. 237/2018**
బిట్వీన్:
Vaddeswarapu Rajini kanth .... పిటీషనర్ / వాది
ఎదిరి
Pinapati Aruna (died) and others .... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
**To,**
**R3:** Pinapati Sarth Chandra S/o Syam Nanarao
**R4:** Machi Sirisha Priyadarshini @ Sirisha W/o Vasantha Kumar.
**R5:** Pinapati Sandhya D/o Syam Nanarao
**R6:** Pinapati Chandra Sekhar S/o Syam Nanarao
**R7:** Pinapati Siddartha D/o Syam Nanarao
All are R/o MIB-26, LIG House No. 118, A.P.H.B. Colony, Housing Board, Moula Ali, Grater Hyderabad, Telangana State . PIN-500040 .... Respondents
పై నెంబరులో పిటీషనర్ సదరు I.A. 290/2022 పిటీషను పరిహారమును కోరుచూ మీ హాజరు కొరకు ది. 03-10-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 03-10-2024
**బి.విజయకుమార్,**
**పిటీషనర్ / వాది తరపు అడ్వకేట్,**
**తెనాలి. సెల్ నెం: 9010201029**

# ఎల్ఐసి నూతన ప్రీమియంలో 35% వృద్ధి

- ఆగస్టులో రూ.19,309 కోట్లుగా నమోదు

**ముంబయి :** ప్రభుత్వ రంగంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) నూతన ప్రీమియం వసూళ్లలో దూసుకుపోతుంది. ప్రస్తుత ఏడాది ఆగస్టులో 35.10 శాతం వృద్ధితో రూ.19,309.10 కోట్ల నూతన వ్యాపార ప్రీమియంను వసూలు చేసింది. 2023 ఇదే నెలలో రూ.14,292.53 కోట్ల ప్రీమియం నమోదయ్యింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ వెల్లడించిన గణంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఐదు మాసాల్లో ఎల్ఐసి నూతన వ్యాపార ప్రీమియం 27.73 శాతం పెరిగి రూ.95,180.63 కోట్లకు పెరిగింది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో రూ.74,516.31 కోట్లుగా చోటు చేసుకుంది.

2024 ఆగస్టులో వ్యక్తిగత ప్రీమియం సెగ్మెంట్‌లో 4.60 శాతం వృద్ధితో రూ.5,047.36 కోట్ల వ్యాపారం నమోదు చేసింది. 2023 ఇదే నెలలో రూ.4,825.52 కోట్ల ప్రీమియం నమోదయ్యింది. ఈ ప్రభుత్వ రంగ బీమా సంస్థ గడిచిన ఆగస్టులో 4.45 శాతం తగ్గుదలతో 16.36 లక్షల కొత్త పాలసీలను జారీ చేసింది. 2023 ఇదే నెలలో 17.12 పాలసీలను విక్రయించింది. 2024-25 తొలి ఐదు మాసాల్లో 3.65 శాతం వృద్ధితో 68.35 పాలసీల అమ్మకాలు చేసింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో 65.95 లక్షల పాలసీలను విక్రయించింది.

## వరద బాధిత పాలసీదారులకు బజాజ్ అలయంజ్ మద్దతు

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వరద బాధిత పాలసీదారులకు క్లెయిమ్స్ ప్రక్రియను సరళతరం చేసినట్లు బజాజ్ అలయంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ తెలిపింది. తక్కువ డాక్యుమెంటేషన్‌తోనే క్లెయిమ్స్‌ను పరిష్కరించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఇందులో భాగంగా వరదల బారిన పడిన కస్టమర్ల డెత్, డిజేబిలిటీ క్లెయిమ్‌ల సెటిల్మెంట్‌కు అత్యంత ప్రాధాన్యతనిచ్చేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది.

## హైదరాబాద్‌లో ఐడిబిఐ బ్యాంక్ 111వ శాఖ ఏర్పాటు

**హైదరాబాద్ :** ఐడిబిఐ బ్యాంక్ హైదరాబాద్ జోన్‌లో 111 శాఖలకు విస్తరించినట్లు ప్రకటించింది. నగరంలోని ముషీరాబాద్‌లో కొత్త శాఖను ఏర్పాటు చేయడం ద్వారా ఈ స్థాయికి చేరినట్లు పేర్కొంది. ఈ కొత్త శాఖను బ్యాంకు అధికారులతో కలిసి ఐఆర్ఎస్ అధికారి, ఆదాయపన్ను శాఖ కమిషనర్ జీవన్ లాల్ లావిడియా ప్రారంభించారు. ఇది హైదరాబాద్ జోన్‌లో 111వ శాఖ కాగా, తెలంగాణలో 51వ శాఖ అని ఆ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ శరత్ కామత్, డిప్యూటీ జోనల్ హెడ్ వి వాసుదేవన్, జిఎం ఆర్‌హెచ్ సందీప్ పట్నాయక్, బ్రాంచ్ హెడ్ దీప్తి అన్నెపు పాల్గొన్నారు.

## ఫిట్‌డేలో మహేష్ బాబు పెట్టుబడులు

**హైదరాబాద్:** ప్రముఖ హీరో మహేష్ బాబుకు చెందిన సంస్థ జిఎంబి ఎంటర్‌టైన్‌మెంట్ నుండి వ్యూహాత్మక పెట్టుబడిని అందుకున్నట్లు న్యూట్రాస్యూటికల్ స్టార్టప్ అయిన ఫిట్‌డే వెల్లడించింది. పోషకాహారం, ఆరోగ్యకరమైన స్నాక్స్ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే ఫిట్‌డే యొక్క మిషన్‌లో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని ఫిట్‌డే వ్యవస్థాపకుడు, సిఇఒ సురేష్ రాజు తెలిపారు. మహేష్ బాబు పెట్టుబడి ఫిట్‌డే రిటైల్ కార్యకలాపాలను విస్తరించేందుకు, కొత్త మార్కెట్‌లలోకి ప్రవేశించేందుకు తోడ్పడుతుందన్నారు.

## ఎల్‌జి నుంచి తొమ్మిది రకాల వాటర్ ప్యూరిఫైర్స్

**న్యూఢిల్లీ :** ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ ఎల్‌జి విలక్షణమైన డిజైన్లతో తొమ్మిది రకాల కొత్త మోడల్స్ వాటర్ ప్యూరిఫైర్స్‌ను విడుదల చేసినట్లు ఆ సంస్థ తెలిపింది. ఇవి ఎయిర్ టైట్ స్టెయిన్ లెస్ స్టీల్ ట్యాంక్, మినరల్ బూస్టర్, ఇన్‌ట్యాంక్ ఎవర్ ఫ్రెష్ యువి ప్లస్, కాంటాక్ట్ లెస్ నిర్వహణ, సంరక్షణ వంటి ఆధునిక ఫీచర్లతో లభిస్తాయని ఆ సంస్థ తెలిపింది. వీటి ధరల శ్రేణిని రూ.17,099 నుంచి రూ.36,999గా నిర్ణయించినట్లు వెల్లడించింది.

## ఢిల్లీ ఎయిర్‌పోర్టులో జిఎంఆర్‌కు మరో 10 శాతం వాటా

- రూ.1,057 కోట్లతో కొనుగోలు
- ఫ్రాపోర్ట్ ఎజి ఫ్రాంక్‌ఫర్ట్‌తో ఒప్పందం




**న్యూఢిల్లీ :** ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ (డిఎఐఎల్)లోని మరో 10 శాతం వాటా కొనుగోలుకు జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ లిమిటెడ్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ వాటాను ఫ్రాపోర్ట్ ఎజి ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ వాల్డ్‌వైడ్ నుంచి దాదాపు రూ.1057 కోట్లతో కొనుగోలు చేస్తోంది. సోమవారం ఈ విషయాన్ని జిఎంఆర్ గ్రూపు ఎక్సేంజీలకు సమాచారం ఇచ్చింది. డిఎఐఎల్‌లో ప్రస్తుతం జిఎంఆర్ ఇన్‌ఫ్రాకు 64 శాతం పెయిడ్ అప్ కాపిటల్ (చెల్లింపు మూలధనం) వాటా ఉంది. ప్రతిపాదిత 10 శాతం వాటా స్వాధీనంతో మొత్తం వాటా 74 శాతానికి చేరనుంది. డిఎఐఎల్‌లో మిగితా 26 శాతం వాటా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) కలిగి ఉంది. ఈ ఒప్పందానికి ఎఎఐ ఆమోదం కూడా లభించాల్సి ఉంది. ఈ ఒప్పందం జరిగిన తర్వాత 180 రోజుల్లో అమల్లోకి రానుంది. డిఎఐఎల్‌లో అదనపు వాటాను కొనుగోలు చేయడం గ్రూప్ యొక్క ప్రధాన ఆస్తులలో మా ఉనికిని మరింత విస్తరించనుందని జిఎంఆర్ గ్రూపు కార్పొరేట్ చైర్మన్ కిరణ్ కుమార్ గ్రంధి పేర్కొన్నారు. ఈ స్వాధీనం తమ లక్ష్యానికి అనుగుణంగా ఉందన్నారు. తమ పోర్టుపోలియోలో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు.

**మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో**
**I.A. 236/2023 in O.S. 237/2018**
బిట్వీన్:
Vaddeswarapu Rajini kanth .... పిటీషనర్ / వాది
ఎదిరి
Pinapati Aruna (died) and others .... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
**To,**
**R3:** Pinapati Sarth Chandra S/o Syam Nanarao
**R4:** Machi Sirisha Priyadarshini @ Sirisha W/o Vasantha Kumar.
**R5:** Pinapati Sandhya D/o Syam Nanarao
**R6:** Pinapati Chandra Sekhar S/o Syam Nanarao
**R7:** Pinapati Siddartha D/o Syam Nanarao
All are R/o MIB-26, LIG House No. 118, A.P.H.B. Colony, Housing Board, Moula Ali, Grater Hyderabad, Telangana State . PIN-500040 .... Respondents
పై నెంబరులో పిటీషనర్ సదరు I.A. 236/2023 పిటీషను పరిహారమును కోరుచూ మీ హాజరు కొరకు ది. 03-10-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 03-10-2024
**బి.విజయకుమార్,**
**పిటీషనర్ / వాది తరపు అడ్వకేట్,**
**తెనాలి. సెల్ నెం: 9010201029**

**PRAJAY**
**Prajay Engineers Syndicate Ltd.**
**CIN:L45200TG1994PLC017384**
Regd. Office: 1-10-63 & 64, 5th Floor, Prajay Coroporate House, Chikoti Gardens, Begumpet, Hyderabad, Telangana 500016, India, Phone : 04066285566,
Email : pesl.cs@prajayengineers.com, investorrelations@prajayengineers.com
website: www.prajayengineers.com

**NOTICE OF THE 30TH ANNUAL GENERAL MEETING, REMOTE E-VOTING & BOOK CLOSURE**

1. Notice is hereby given that, The 30th Annual General Meeting (AGM) of the company will be convened on Friday, the 27th day of September, 2024, at 5:30 P.M. (IST), at the Registered office Address of the company through Video Conferencing ("VC") / Other Audio-Visual Means ("OAVM") facility in compliance with the applicable provisions of the Companies Act, 2013, and rules framed thereunder and the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, read with general circular numbers 14/2020 dt. 08.04.2020, 17/2020 dt. 13.04.2020, 20/2020 dt. 05.05.2020, 28/2020 dt. 17.8.2020, 02/2021 dt. 13.01.2021, 19/2021 dt. 08.12.2021, 21/2021 dt. 14.12.2021, 02/2022 dt. 05.05.2022, 10/2022 dated 28.12.2022 and 09/2023 dated 25.09.2023 issued by the Ministry of Corporate Affairs (MCA) and SEBI Circular no(s). SEBI/HO/CFD/CMD2/CIR/P/2022/62 dt. 13.05.2022, SEBI/HO/CFD/PoD-2/P/CIR/2023/4 dt. 05.01.2023 and SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2023/167 dt. 07.10.2023 without physical presence of the members of the company at a common venue.
2. In terms of MCA Circulars and SEBI Circular, The Notice of the 30th Annual General Meeting and Annual Report for the FY 2023-24 has been sent by Electronic means (E-mail) to all those members whose E-mail Addresses are registered with the company/Registrar and Share Transfer Agent (RTA) or with their respective Depository Participants. The Requirement of sending physical copy of the Notice of the 30th Annual General Meeting and Annual Report for the year 2023-24 to the members have been dispensed with vide MCA Circulars and SEBI Circular.
3. The Notice of the 30th Annual General Meeting and Annual Report for the year 2024 will also be available on the website of the company i.e. www.prajayengineers.com and on the website of the stock exchanges at www.bseindia.com and www.nseindia.com and on the website of CDSL (agency for providing the Remote e-Voting facility and e-voting system during the AGM/EGM) i.e. www.evotingindia.com.
4. All the members please be informed that
   - The business as set out in the notice of 30th Annual General meeting will be transacted through voting by electronic means only.
   - The remote E-voting shall commence on Monday, 23 September, 2024 at 09.00hrs. (IST)
   - The remote E-voting shall end on Thursday, 26 September, 2024 at 17.00hrs. (IST)
   - The cut-off date for determining the eligibility to vote through remote E-voting or through E-voting during the 30th AGM is Friday, 20 September, 2024.
   - The register of members and share transfer books of the company will remain closed from Saturday, 21 September, 2024 to Friday, 27 September, 2024 (both days inclusive) for the purpose of the 30th AGM of the company.
5. In case of any queries, you may refer the Frequently Asked Questions (FAQs) for Shareholders and e-voting user manual for Shareholders available at the help tab of https://www.evotingindia.com/ or call on or send a request to helpdesk.evoting@cdslindia.com or contact at toll free no. 1800 22 55 33.
6. . For any Assistance or any matter connected with the above, members may contact by writing an e-mail to investorrelations@prajayenginers.com

By order of the Board
for **PRAJAY ENGINEERS SYNDICATE LIMITED**
Sd/-
**Dr. Vijaysen Reddy**
Chairman & Managing Director
**DIN:00291185**

Place: Hyderabad
Date:09.09.2024

## హైడ్రాకు చట్టబద్ధతేది?

- ఎంపి లక్ష్మణ్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లలోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేస్తున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) అధికారాలు, విధులకు సంబంధించి, దాని పరిధికి సంబంధించి చట్టబద్ధత కల్పించకపోవడం సరిగాదని ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపి డాక్టర్ కె లక్ష్మణ్ అన్నారు. కేవలం జిఒ 99కు అనుగుణంగా ఇష్టానుసారంగా వ్యవహరించడం దారుణమన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రసర్కారు ఆరు గ్యారంటీలను అమలు చేయలేక హైడ్రా పేరుతో కొత్త చర్చకు తెరలేపిందని విమర్శించారు. సిఎం, రాష్ట్ర మంత్రులు ఢిల్లీ నాయకులకు గులాంలుగా మారారన్నారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా కాంగ్రెస్ నేతలకు చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. డెంగ్యూ జ్వరాలతో ఆస్పత్రులు నిండిపోతున్నాయని, వారికి వైద్య చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల ప్లేటు ఫిరాయింపులపై కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు.

## వరద సహాయం
# తక్షణమే విడుదల చేయాలి

- బాధిత ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలి
- కేంద్ర ప్రభుత్వానికి సిపిఎం డిమాండ్
- సాయుధ పోరాట పక్షోత్సవాలను జయప్రదం చేయండి
- బిజెపి - ఆర్‌ఎస్‌ఎస్ వక్రీకరణలను తిప్పికొట్టండి
- పార్టీ శ్రేణులు, ప్రజలకు సిపిఎం పిలుపు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో వరద ప్రమాదం గతంలో ఎప్పుడూ లేనంత తీవ్రంగా వచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గం తెలిపింది. వరద సహాయాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. సోమవారం హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గం సమావేశమైంది. అనంతరం ఒక ప్రకటన విడుదల చేసింది. వర్షం, భారీ వరదలతో ఖమ్మం మళ్లీ వణికిందని గుర్తు చేసింది. వరద నష్టం తీవ్రంగా ఉన్నదని తెలిపింది. ఇంత జరిగినా కేంద్ర ప్రభుత్వం నుంచి బాధ్యతాయుతమైన స్పందన కరువైందని విమర్శించింది. ఇద్దరు కేంద్రమంత్రులు రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నా వరద నష్టం పట్ల బాధ్యతగా వ్యవహరించడం లేదని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం స్పందించి వరద సహాయం విడుదల చేయాలని డిమాండ్ చేసింది. సర్వం కోల్పోయిన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని కోరింది. రాష్ట్ర ప్రభుత్వం వరద నష్టం రూ.ఐదు వేల కోట్లకుపైగా కావాలని ప్రాథమిక అంచనా వేసిందని తెలిపింది. లోతుగా పరిశీలించిన తర్వాత ఆస్తి, ప్రాణ నష్టంతోపాటు పంట నష్టం వంటి వాటి గురించి తెలుస్తుందని, అప్పుడు వరద నష్టం అంచనా పెరిగే అవకాశమున్నదని వివరించింది. రాష్ట్రంలో పరిస్థితి ఇంత తీవ్రంగా ఉంటే కేంద్రం ఇప్పటి వరకు నష్టపరిహారం ప్రకటించలేదని విమర్శించింది. వరదలొచ్చిన తర్వాత ఎప్పుడో సహాయం గురించి ప్రకటిస్తే ఉపయోగం ఏం ఉంటుందని ప్రశ్నించారు. తక్షణం సహాయం అందితేనే ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని సూచించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసింది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంపై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న వక్రీకరణలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులు, ప్రజలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గం పిలుపునిచ్చింది. రాష్ట్రంలోని పోరాట కేంద్రాలను కలుపుతూ కళాకారుల బృందం శౌర్యయాత్రను నిర్వహిస్తున్నదని తెలిపింది. ఇండియన్ యూనియన్‌లో తెలంగాణ విలీన దినోత్సవాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఇందుకు సంబంధించి పక్షోత్సవాలు జరుగుతున్నాయనీ, అన్ని జిల్లాల్లో సభలు, సమావేశాలను జరపాలని కోరింది. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సంబంధించి వాస్తవ చరిత్రను కొత్తతరం ముందుకు తేవాలని నిర్ణయించిందని తెలిపింది.



## ప్రజల పక్షాన ఉద్యమించిన కాళోజీ

ప్రజాశక్తి కల్చరల్

కాళోజీ నారాయణరావు కవితలు జన సామాన్యం వాడుక భాషలో వుంటాయని కారణం ప్రజల పక్షం వహించి అయన ఉద్యమించారను వక్తలు పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభలోని కళా సంగీత నాట్య వేదికపై ధిక్కార స్వరం కాళోజీ నారాయణరావు జయంతి గాన సభ నిర్వహణలో ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపపరలో భాగంగా జరిగింది. ప్రధాన వక్త గా ప్రముఖ కాలమిస్ట్ జయ సూర్య మాట్లాడుతూ తాను రాసిన సాహిత్యం పరిమితమే అపరిమిత పోరాట స్ఫూర్తి రగిలించారని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న కాళోజీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అంతే స్ఫూర్తి తో ఉద్యమించి కార్య క్షేత్రంలో నిలిచిన యోధుడు అని వివరించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రాంతలకు అతీతంగా తెలుగు వారి ఖ్యాతిని నిలిపిన మహనీయులుతో పాటు దేశ మహోన్నతుల స్మరిస్తూ ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర చేస్తున్నామని తెలిపారు పత్రికా రచయిత సాయి కుమార్ రెడ్డి, కేంద్ర సెన్సార్ బోర్డ్ సభ్యులు ఎస్‌బి రాం పాల్గొని కాళోజీకి నివాళులర్పించారు

## యుపిఐతో మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

- నెల వ్యవధిలోనే 1120 మోసాలు
- నిందితులు రాజస్థాన్‌కి చెందిన వారుగా గుర్తింపు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి నరసింహా

యూపీఐ మోసాలతో డబ్బులు కాజేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. రూ. నాలుగు కోట్ల మోసాలకు పాల్పడ్డ 13 మందిని రిమాండ్‌కు తరలించారు. వీరు రూ. నాలుగు కోట్ల వరకు మోసాలకు పాల్పడినట్టు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ కమిషరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిసిపి నరసింహ వెల్లడించారు. సుమారు 20 నుంచి 25 మధ్య వయస్సు గల రాజస్థాన్‌కు చెందిన కొందరు యువకులు ఓ ముఠాగా ఏర్పడి.. హైదరాబాద్‌లోని బజాజ్ షోరూమ్‌లే టార్గెట్‌గా తనిఖీ చేసేవారు. విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేసి షోరూమ్ క్యూఆర్ స్కాన్‌ను రాజస్థాన్‌కు చెందిన వారి ముఠాకు పంపేవారు. వారు అక్కడ నుంచి డబ్బును పంపించి రెండు రోజుల తర్వాత రాంగ్ పేమెంట్ అని బ్యాంక్ వారికి చెప్పడంతో వారి డబ్బులు తిరిగి అకౌంట్‌లోకి రిటర్న్ చేసుకునేవారు. ఈ విషయమై సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లోనూ కేసులు నమోదయ్యాయి. బజాజ్ ఎలక్ట్రానిక్స్ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సిసిఎస్ శంషాబాద్, సిసిఎస్ బాలనగర్, మాదాపూర్, కెపిహెచ్‌బి పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. సోమరాజు, సునిల్, లాక్రామ్, శర్వాణ్, సోమరాజ్, శివలాల్, రమేష్, శ్రావణ్, పప్పురామ్, శ్రవణ్, రాకేష్, రమేష్, అశోక్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.1.72 లక్షల నగదు, రూ.50 లక్షల విలువ గల ఎలక్ట్రానిక్ వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితునితో పాటు ముఠాలోని సభ్యులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రాజస్థాన్‌ను పంపించినట్టు డిసిపి తెలిపారు. అరెస్ట్ చేసిన 13మంది నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక రుగ్మతల నివారణకు
# మరో ఉద్యమం రావాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రజాశక్తి కల్చరల్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా వాటి ఫలాలు ఇంకా ప్రజలకు అందలేదని సామాజిక రుగ్మతలు తొలగించేందుకు మరో ఉద్యమం రావాలి అని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు ఇందుకు కవులు కళాకారులు బాధ్యత తీసుకోవాలని అయన కోరారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై ధిక్కార కవి కాళోజీ నారాయణరావు 108, వ జయంతి వేడుకలు సందర్భంగా రాష్ట్ర సాహిత్య అకాడెమీ నిర్వహణలో కవి సమ్మేళనం జరిగింది ముఖ్య అతిథిగా జూపల్లి కృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ మహా కవికి పాండిత్యం తెలుసి వుంటే చాలనీ అదే ప్రజా కవి కావాలంటే ప్రజల బాధలు కష్టాలు తెలిసి వుండాలని అన్నారు శ్రీశ్రీ ప్రజల గొడవ తన గొడవ గా భావించారని కాళోజీ నా గొడవలో తెలంగాణ ప్రజ గొడవ చెప్పారని అన్నారు. మన వాడు అన్యాయం చేస్తే పాతి పెడతాం అన్న కాళోజీ చెప్పిన మాట పాటిస్తే చాలా శాతంను అలా చేయాల్సి వుంటుందని అన్నారు. సాంస్కృతిక శాఖ కేవలం ఆట పాట కు మాత్రమే కాదనీ సంస్కృతీ జీవన విధానం అన్నారు కాళోజీ కవితల స్ఫూర్తిని గ్రహిస్తే సమాజంలో పలు సంస్కరణలు అమలు చేయవచ్చని ఇందుకు కవులు కళాకారులు సహకారం అవసరమని అన్నారు త్వరలో వీరితో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు అధ్యక్షత వహించిన సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ కాళోజీ అంటేనే సామాన్య జనుల గొంతుక ధిక్కార స్వరం అన్నారు నాటి ప్రధాని పివి నరసింహారావు పద్మ విభూషణ్ అవార్డును కాళోజీకి బహుకరించేందుకు ముందు ఆయన అంగీకరిస్తారో లేదో అని సంకోచించారనీ వివరించారు రాష్ట్ర గీత కర్త అందెశ్రీ .మాట్లాడుతూ కవులు రచయితలు కళాకారులు నిజాన్ని నిర్భయంగా స్వేచ్ఛగా చెపాలని పాలకులకు వత్తాసు పలకడం వల్లనే గతంలో వచ్చిన తెలంగాణ ఆశయాలు సాకారం కాలేదని చెప్పేరు నేటి నిజం పత్రిక సంపాదకుడు బైస దేవ దాసు కాళోజీ నా గొడవ అందెశ్రీ నిప్పుల వాగు నేటి తరం వారు తప్పక చదవండి అని తెలిపేరు సాహిత్య అకాడెమీ కార్యదర్శి బాలా చారి స్వాగతం పలికిన సభలో పర్యాటక సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ యాదగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద అపశృతి

- పారిశుధ్య పనులు చేస్తూ విద్యుదాఘాతంతో సఫాయి కార్మికుని మృతి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

గణేష్ మండపం సమీపంలో అపశృతి నెలకొంది. మండపం వద్ద శుభ్రం చేసేందుకు వెళ్లిన గ్రామ పంచాయతీ కార్మికుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలంలోని రాజపేట్ గ్రామంలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజపేట్ గ్రామ పంచాయతీకి చెందిన పారిశుద్ధ కార్మికుడు.. దాసరి పోచయ్య (60) రోజు మాదిరిగానే సఫాయి కార్మికునిగా విధులు నిర్వహించేందుకు ఇంటి నుంచి వెళ్లాడు. గణేష్ మండపం వద్దకు వెళ్లి అక్కడ శుభ్రం చేస్తున్నాడు. అక్కడ ఏర్పాటు చేసిన జే వైరును పక్కన పెట్టేందుకు పట్టుకోగా పోచయ్యకు విద్యుత్ షాక్ తగిలి కుప్పకూలిపోయారు. విషయం తెలుసుకున్న గణేష్ మండప నిర్వాహకులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా కార్మికుడు పోచయ్య అప్పటికే మృతిచెంది ఉన్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హవేలి ఘనపూర్ ఎస్‌ఐ సత్యనారాయణ తెలిపారు. సఫాయి కార్మికుడు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## జిపి కార్మికుడు ఆత్మహత్యాయత్నం

- ఏడు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పారిశుధ్య కార్మికుడు

ఏడు నెలలుగా జీతం రాకపోవడంతో గ్రామ పంచాయతీ కార్మికుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని అల్లీపూర్‌లో సోమవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లీపూర్‌కు చెందిన సూరంపల్లి బాలపీరు గ్రామ పంచాయతీలో అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికుడిగా కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్నాడు. ఏడు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. జీతం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శిని కోరాడు. జీతం ఇవ్వడం లేదని రెండు నెలల నుంచి విధులకు హాజరు కావడం లేదు. ఈ క్రమంలో తోటి కార్మికులందరికీ జీతాలు ఇచ్చి తనకు జీతం ఇవ్వకపోవడంలో బాలపీరు మనస్తాపానికి గురయ్యాడు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ముందే పురుగుల మందు తాగాడు. ఇతర కార్మికులు వెంటనే నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్టు బంధువులు తెలిపారు. బాలపీరుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న పోలీసులు

## గిరిజనులకు పోలీసుల చేయూత

- మూడు వాగులు దాటి నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మహబూబాబాద్ జిల్లా గూడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని అత్యంత మారుమూల ఏజెన్సీ గ్రామానికి పోలీసులు వెళ్లి వరదల్లో చిక్కుకున్న గిరిజనులకు తమ చేయూతను అందించారు. సరిగ్గా రోడ్డు సౌకర్యమైనా లేని దొరవారి తిమ్మాపురం గ్రామానికి వెళ్లేందుకు.. మూడు వాగులు దాటి.. ఎనిమిది కిలోమీటర్ల అభయ అరణ్యంలో ప్రయాణించారు. జిల్లాలో పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో దొరవారి తిమ్మాపురం గ్రామానికి బాహ్య ప్రపంచంతో రాకపోకలు తెగిపోయాయి. దాంతో అక్కడి ప్రజలు నిత్యావసరాలు లభించక విలవిల్లాడుతున్నారు. విషయం తెలుసుకున్న గూడూరు సిఐ బాబురావు గూడూరు, కొత్తగూడ, గంగారం ఎస్‌ఐలు గిరిధర్‌రెడ్డి, కుష కుమార్, రవికుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి ఆ గ్రామాన్ని సందర్శించారు. రెండు ట్రాక్టర్ల సహాయంతో అడవిలో ఎనిమిది కిలోమీటర్లు వెళ్తుండగా మూడుసార్లు బురదలో ట్రాక్టర్ దిగబడింది. అయినా వెనుదిరగకుండా మరో ట్రాక్టర్ సహాయంతో బయటకు తీసి ప్రమాదకరంగా ప్రవహిస్తున్న మూడు వాగులను దాటి అతి కష్టంమీద గ్రామానికి చేరుకున్నారు. సహాయం కోసం ఎదురుచూస్తున్న ఆ గ్రామంలోని 23 కుటుంబాలకు 15 రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేసి భరోసానిచ్చారు. గిరిజనులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వర్షం సైతం లెక్కచేయకుండా వాగులు వంకలు దాటుతూ ఏజెన్సీ గ్రామానికి వచ్చి నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన పోలీసులకు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొరవారి తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెనుక ప్రభాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు టిఎంఎస్‌ఆర్‌యు సహాయం

- పాలడుగు భాస్కర్‌కు చెక్కు అందజేత

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

చెక్కును అందజేస్తున్న టిఎంఎస్‌ఆర్‌యు నాయకులు

ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, అకాల వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు తెలంగాణ మెడికల్, సేల్స్ రిప్రజెంటేటీవ్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. సోమవారం హైదరాబాద్‌లో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్‌కు దానికి సంబంధించిన చెక్కును ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ భానుకిరణ్, సంయుక్త ప్రధాన కార్యదర్శి ఎ.నాగేశ్వర్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా భాను కిరణ్ మాట్లాడుతూ..వర్షాలతో సర్వం కోల్పోయి కష్టకాలంలో ఉన్న కార్మికులను ఆదుకోవడం తమ కర్తవ్యంగా భావించి ఈ సహాయం చేశామని తెలిపారు. టిఎంఎస్‌ఆర్‌యు రాష్ట్ర కమిటీని పాలడుగు భాస్కర్ అభినందించారు.

## 23న కార్మిక సంక్షేమ కార్యాలయం ఎదుట ధర్నా

- భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులను ఆదుకోవాలి
- ప్రభుత్వ పథకాల నిర్వహణను ఇన్సూరెన్స్ కంపెనీలకివ్వొద్దు
- భవన నిర్మాణ కార్మిక సంఘాల సంయుక్త సమావేశంలో వక్తలు

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల నిర్వహణను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 23న హైదరాబాద్‌లోని కార్మిక సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు ప్రకటించారు. పదో తేదీ నుంచి 22వ తేదీ వరకు దశలవారీగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగూరు రాములు అధ్యక్షతన జరిగింది. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు తీర్మానం ప్రవేశపెట్టారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో వారితోపాటు ఎ రాజు, ఇ జగన్, ఆర్ వెంకటేష్ (సిఐటియు), జి అనురాధ (ఐఎఫ్‌టియు), జి నాగయ్య (ఐఎఫ్‌టియు), సాంబశివుడు (ఐఎఫ్‌టియు), కామల ఐలయ్య (బిఎన్‌ఆర్‌కెఎస్), ఎస్ కుమార్, చంద్రమౌళి (ఎస్‌బిఎన్‌కెఎస్), పాలడుగుల రమేష్, పోతరాజు కుమారస్వామి (బిఆర్‌టియు), ఇ చిన్నారావు, జె అనిల్ కుమార్ (టిబిఎన్‌కెటియు) ఆమోదం తెలుపుతూ మాట్లాడారు. తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం లాంటి సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పుకోవడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని నియమించి నిధులను దారి మళ్లించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని కోరారు. సంక్షేమ పథకాల అమలు కోసం ఇన్సూరెన్స్ కంపెనీలను టెండర్లకు ఆహ్వానించడం దారుణమన్నారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో 25 లక్షల మంది భవన, ఇతర నిర్మాణ కార్మికులుంటే 15.9 లక్షల మంది బోర్డులో రెన్యూవల్ చేసుకున్న వర్కర్లుగా మాత్రమే ఉన్నట్టు చూపడం దారుణమన్నారు. గిగ్ వర్కర్లకు ప్రీమియం ఎక్కడ నుంచి చెల్లిస్తారని నిలదీశారు. భవన నిర్మాణ కార్మికుల కడుపు కొట్టి పెద్ద పెద్ద ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టటం కోసమే ప్రభుత్వం టెండర్లకు పిలిచిందని విమర్శించారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వటం వలన నేడు కార్మికులకు వస్తున్న స్కీములు అందకుండా పోతాయన్నారు. చిన్న చిన్న కారణాలు చూపి తప్పులు వెతికి కార్మికులకు నష్టపరిహారాలు అందకుండా చేస్తాయని వాపోయారు. సెస్సు నిధులను ఎవరు వసూలు చేస్తారు? ఉన్న నిధులకు రక్షణ ఎవరు? అని ప్రశ్నించారు.

## కాంగ్రెస్... కార్యకర్తల పార్టీ

- టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ కార్యకర్తల పార్టీ అని, వారి కృషి వల్లే తనకు టిపిసిసి చీఫ్ పదవి అవకాశం వచ్చిందని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆహ్వానం మేరకు సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దూలపల్లిలోని ఆయన నివాసానికి మహేష్ కుమార్ గౌడ్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు మైనంపల్లి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల పార్టీ అని, అన్ని వర్గాలు రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడం లక్ష్యంగా కృషి చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో కార్యకర్తల కృషి, త్యాగాల వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులకు లబ్ది చేకూర్చడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ తొమ్మిది నెలల పరిపాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని చెప్పారు. అంతకు ముందు వరద బాధితుల సహాయార్థం ఖమ్మం జిల్లాకు పంపిస్తున్న నిత్యావసర సరుకుల వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

## నీటి గుంటలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

మద్యం మత్తులో నీటి గుంటలో పడి వ్యక్తి ప్రాణం కోల్పోయాడు. ఈ ఘటన కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండలంలో జరిగింది. ఎస్‌ఐ కమలాకర్, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. సిర్పూర్ గ్రామపంచాయతీ రైస్‌మిల్ కాలనీకి చెందిన షేక్ హుస్సేన్‌కు భార్యతో మనస్పర్ధల కారణంగా పదేళ్ల కిందట విడాకులయ్యాయి. అప్పటి నుంచి హుస్సేన్ తన అక్క సబేరా బేగం ఇంటి వద్ద ఉంటున్నాడు. ఆదివారం రాత్రి మద్యం తాగాడు. ఆ తర్వాత బీడీలు తెచ్చుకుంటానని ఇంటి నుంచి వెళ్లాడు. బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. ఉదయం ఏడు గంటలకు ఇంటి పక్కన ఉన్న నీటి గుంటలో పడి ఉండగా చూశారు. అప్పటికే మృతి చెందాడు. అతని అక్క ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

## కేంద్రీయ విశ్వవిద్యాలయంలో తెలంగాణ భాషా దినోత్సవం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని తెలుగుశాఖ ఆధ్వర్యంలో "తెలంగాణ భాషా దినోత్సవం" ఘనంగా నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ... కాళోజీ జీవితం, వ్యక్తిత్వం, సాహిత్యంలో గల గొప్పతనం గురించి విశ్లేషించారు. తెలంగాణ భాష, యాస కోసం "నా గొడవ" ద్వారా తన జీవితాంతం పరితపించారనీ, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సురవరం, దాశరథి, వట్టికోట ఆళ్వార్ స్వామి లాంటి వారితో కలిసి నిజాం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారని కొనియాడారు. కాళోజి కవిత్వం గురించి ఆచార్య పి వారిజా రాణి మాట్లాడుతూ.. "అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు ఒకచోట" అంటూ ఆయన కవిత్వంలో పీడీత వర్గ నిర్మూలన కోసం పాటుపడిన విధానాన్ని తెలిపారు. లార్డ్ బైరన్ చెప్పిన "ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక" అన్న నినాదం ద్వారా సాహిత్య శక్తిని లోకానికి అందించారని కొనియాడారు. ఆచార్య వి.త్రివేణి మాట్లాడుతూ.. కాళోజీ తన కథల్లో సమకాలీన ప్రజా జీవితాన్ని ఆధారం చేసుకుని తెలంగాణ సమాజంలోని సమస్యలకు కథారూపం ఇచ్చారని ప్రశంసించారు. డాక్టర్ పి.విజయ్ కుమార్ "కాళోజీ భాషా వైవిధ్యం' అన్న అంశంపై ప్రసంగిస్తూ తెలంగాణ సజీవ భాషలోని ఔన్నత్యాన్ని తన జీవితాంతం నిలుపుకున్న భాషా వాది కాళోజీ అని అభివర్ణించారు.

## గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

సరదాగా కోసం వెళ్లి చేపలు పడుతూ ప్రమాదవశాత్తు కాల్వలో జారిపడి గల్లంతైన వ్యక్తి మృతదేహం నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలంలోని ఎఎమ్‌ఆర్‌పి కాల్వలో సోమవారం లభ్యమైంది. గుడిపల్లి ఎస్‌ఐ డి నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవరకొండ పట్టణానికి చెందిన మహ్మద్ జుబేర్ (47) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఆదివారం సాయంత్రం స్నేహితుడు ఆరిఫ్‌తో కలిసి మండలంలోని అక్కంపల్లి జలాశయం ప్రధాన గేట్ల దిగువన ఎఎమ్‌ఆర్‌పి కాలువ వద్దకెళ్లారు. అక్కడ చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు కాలువలో పడి గల్లంతయ్యాడు. ఆరిఫ్ వెంటనే పోలీసులకు సమాచారం అందజేశాడు. దాంతో ఎస్‌ఐ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి గేట్ల ద్వారా నీటి విడుదల ఆపేశారు. జాలరులతో గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ రాత్రి సమయం కావడంతో జుబేర్ ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం మళ్లీ గాలింపు చర్యలు చేపట్టగా కాలువలో మృతదేహం లభ్యమైంది. సంఘటనా స్థలాన్ని కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ్ గౌడ్ పరిశీలించి ప్రమాద విషయాలు ఎస్‌ఐని అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

## స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్

- టిజెఎస్ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ పలువురు నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ జన సమితి బిసి విభాగం అధ్యక్షులు జశ్వంత్ కుమార్ అధ్యక్షతన సోమవారం హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రిజర్వేషన్ల పెంచాలంటూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ అందరికి సమాన అవకాశాలు వస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాజ్యసభ సభ్యులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ కులగణనకు ఆర్‌ఎస్‌ఎస్ అడ్డుపడుతున్నదని తెలిపారు. కులగణన డిమాండ్‌ను కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ బలంగా వినిపిస్తున్నారని కొనియాడారు. రాహుల్ గాంధీయే చొరవ తీసుకుని పార్లమెంటులో కులగణన కోసం ప్రయివేటు బిల్లు పెట్టాలని కోరారు. తెలంగాణ బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ముస్లింలను బిసిల నుంచి తొలగించి ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇచ్చినట్టుగా ప్రత్యేకంగా ఇచ్చుకోవాలని డిమాండ్ చేశారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కులగణన పట్ల ఆర్‌ఎస్‌ఎస్ తీరు పెళ్లి చేయండి కానీ సంసారం చేయనీయొద్దన్నట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. కులగణన చేయమంటూనే ఆ వివరాలు బహిర్గతం చేయొద్దనడం సరికాదని హితవు పలికారు. రాహుల్ గాంధీ కులగణనకు ఆదేశించినా సిఎం రేవంత్త రెడ్డి చుట్టూ శిఖండిలు చేరి పడనివ్వడం లేదని విమర్శించారు. రాహుల్ గాంధీ మాటలు రేవంత్ రెడ్డికి నిజంగా శిలాశాసనమే అయితే వెంటనే కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిజెఎస్ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వర్ రావు, టిజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.